A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

సంచిక :01 సంపుటి : 198 మంగళవారం మార్చి 05- 2024 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)


సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా

# ఎలాంటి మార్పు లేదు

## : ప్రధాని మోదీ



- మోదీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అన్న మోదీ
- కాళేశ్వరం విషయంలో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కవుతోందని ఆరోపణ
- 140 కోట్ల మంది ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్య

త్వరలో జగనున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లను గెలవాలని ప్రధాని అన్నారు. ఆదిలాబాద్ లో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ... ఇది ఎన్నికల సభ కాదని, అభివృద్ధి ఉత్సవ సభ అని చెప్పారు. 15 రోజుల వ్యవధిలో 5 ఎయిమ్స్ లను ప్రారంభించామని తెలిపారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదని చెప్పారు. మోదీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని మోదీ అన్నారు. దేశంలో 7 మెగా టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని... ఇందులో ఒకటి తెల ంగాణలో పెడుతున్నామని చెప్పారు. తెలంగాణలో సమ్మక్క సారక్క పేరుతో గిరిజన యూనివర్శిటీని స్థాపించామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని... ఈ ప్రాజెక్ట్ విషయంలో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కవుతోందని చెప్పారు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా పాలనలో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. గతంలో మీరు తిన్నారు... ఇప్పుడు మేం తింటాం అనే రీతిలో కాంగ్రెస్ ఉందని చెప్పారు. 140 కోట్ల మంది ప్రజలే తన కుటుంబమని... ప్రజల కలలను సాకారం చేసేందుకు తాను పని చేస్తానని అన్నారు.



# టెట్, టీఆర్టీ పరీక్ష షెడ్యూల్ మార్చండి..

## -ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 04: ఏపీలో జరుగుతోన్న టెట్, టీఆర్టీ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్‌ను మార్చాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పరీక్షల మధ్య 4 వారాల సమయం ఉండాలని, రాత పరీక్ష తర్వాత 'కీ'పై అభ్యంతరాల స్వీకరణకూ సమయం ఇవ్వాలని సూచించింది. 2018లో జరిగిన టెట్, టీఆర్టీ మధ్య తగిన సమయం ఇచ్చారని, ఇప్పుడు మాత్రం హడావిడిగా నిర్వహిస్తున్నట్లుగా ఉందని కోర్టు అభిప్రాయపడింది.



# సీఎం జగన్ సమక్షంలో వైయస్సార్ పార్టీలో చేరిన భూమా కిషోర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి మార్చి 04 : నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గానికి చెందిన బిజెపి ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు భూమా వీరభద్రారెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, గంధం భాస్కర్ రెడ్డి, సర్వాయిపల్లె రాజా లతో పాటు తన అనుచర వర్గంతో వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు శాసనసభ్యులు గంగుల నాని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర జల వనరుల మండలి సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇదేనా జగన్... నీ మార్కు?

## - రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా అంటున్నారని వెల్లడి

## -టీడీపీ పోల్చుకోవడానికి వైసీపీకి ఏముందని వ్యాఖ్యలు



ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా అంటున్నారని పేర్కొన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 100 సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. టీడీపీతో వైసీపీకి పోలికే లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి మరొక్కసారి చెబుతున్నా... ఏంచేశారని మీరు టీడీపీతో పోల్చుకుంటారు? అని ప్రశ్నించారు.

"జగన్ మార్కు అంట... బాబాయ్ హత్య నీ మార్కు! రక్త చరిత్ర... నీ మార్కు! సొంత చెల్లి పుట్టుకపై నీచపు ప్రచారం చేయడం నీ మార్కు! అమ్మను గెంటేయడం నీ మార్కు!" అని విమర్శించారు.

"బాబాయ్ ని చంపి గుండెపోటు ఉన్నారు... పనికిమాలిన సాక్షి ఇక్కడే ఎక్కడో ఉండి ఉంటుంది... ఆ రోజు ఆ టీవీ చానల్ లో వచ్చిందా, లేదా? ఆ తర్వాత గొడ్డలిపోటు అన్నారా, లేదా? నాకు తెలియకముందే గొడ్డలిపోటు అన్నారు... ఆ గొడ్డలి ఎవరిచ్చారు జగనన్నా? అని చెల్లి అడుగుతోంది.

దీనిపై సీబీఐ విచారణ కావాలన్నావా, లేదా? ఆ తర్వాత మళ్లీ సీబీఐ వద్దని నాటకాలు ఆడావా, లేదా? సీబీఐ అధికారులపైనే కేసులు పెట్టావా, లేదా?

సీబీఐ విచారణ వేయమని వాళ్ల చెల్లెలే అడిగింది. అందుకు నాకేమీ బాధ లేదు... 11 కేసులు ఉన్నాయి, ఇది కూడా వేస్తే 12వ కేసు అవుతుంది... అవినాశ్ రెడ్డి బీజేపీలోకి వెళ్లిపోతాడు కాబట్టి నేను విచారణ వెయ్యలేనని చెప్పిన దొంగ ఎవరు?" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# వైసీపీని వీడెందుకు

# మరో ఎమ్మెల్సీ సిద్ధం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 04:

ఏపీలో అధికార వైసీపీ ని వీడి ఇప్పటికే పలు పార్టీలో చేరిన వారి వరుసలో మరో ఎమ్మెల్సీ పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. అయితే పార్టీని వీడవద్దని వైసీపీకి చెందిన కీలక నేతలు బుజ్జగింపుల పర్వం మొదలు పెట్టారు. ఉమ్మడి విజయనగరం జిల్లా శృంగవరపు కోట నియోజకవర్గంలో నాన్ లోకల్ అయిన సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు ఈ సారి ఎన్నికల్లోనూ అవకాశం ఇస్తుండడంతో స్థానికుడైన ఎమ్మెల్సీ రఘురాజు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

మొదటిసారి టికెట్ ఇచ్చినపుడు సర్దుకుపోయి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పనిచేసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారు. దీంతో రఘురాజుకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారు. రెండోసారి కూడా సిట్టింగ్ అవకాశం ఇస్తుండడంతో రఘురాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తే సహకరించేది లేదని, తానేంటో, తన రాజకీయం అంటే ఏంటో చూపిస్తానని అధిష్టానాన్ని పరోక్షంగా హెచ్చరించారు. ఇందులో భాగంగా రఘురాజు తన సతీమణి సుధారాణి తో పాటు



నియోజకవర్గంలోని ఎంపీటీసీలను, సర్పంచులను, మరికొంత మంది వైసీపీ నాయకులను అమరావతికి పంపి టీడీపీలో చేరాలని పురామయించారు. వారంతా సోమవారం సాయంత్రం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీకి చెందిన కీలక నేతలు ఎమ్మెల్సీ రఘురాజును బుజ్జగించే ప్రయత్నాలు చేశారు. తనకే టికెట్ ఇవ్వాలని రఘురాజు పట్టుబడుతున్నారు.

# ఆళ్లగడ్డలో మారుతున్న లెక్కలు..

# భూమా అఖిల ప్రియకు చెక్ పెట్టేందుకేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 04:

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల గడువు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల్లో ఫిరాయింపులు జోరందుకున్నాయి. టికెట్ దక్కని సీనియర్లు వలసబాట పట్టారు. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం పార్టీలను వీడటానికి వెనుకాడట్లేదు.

ఈ రెండు పార్టీల నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో వలసలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కేశినేని నాని, కేశినేని శ్వేత, నల్లగట్ల స్వామిదాస్, వల్లభనేని బాలశౌరి, లావు కృష్ణదేవరాయలు, కొలుసు పార్థసారథి, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, రావెల కిశోర్ బాబు.. ఇలా సీనియర్లందరూ పార్టీలు ఫిరాయించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పార్టీ ఫిరాయించిన వారిలో ఉన్నారు. తాజాగా కర్నూలు జిల్లాకు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి.. ఈ జాబితాలో చేరారు. బీజేపీకి గుడ్‌బై చెప్పిన ఆయన అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొద్దిసేపటి కిందటే తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఆయన చేతుల మీదుగా వైఎస్ఆర్సీపీ కండువా కప్పుకొన్నారు.

భూమా కిషోర్ రెడ్డి సొంత నియోజకవర్గం.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ. భూమా కుటుంబానికి చెందిన నాయకుడు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి భూమా అఖిలప్రియకు అన్న వరుస అవుతారు. ఆమె పెదనాన్న కుమారుడే కిశోర్ రెడ్డి. ఉమ్మడి కర్నూలు జిల్లా రాజకీయాలపై ఆయన గట్టిపట్టు ఉంది.

ఈ ఎన్నికల్లో బీజేపీ తరఫున ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆశించారు భూమా కిశోర్ రెడ్డి. దీనికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఆయనకు టికెట్ దక్కడం సాధ్యపడేలా కనిపించట్లేదు.

దీనితో పార్టీ ఫిరాయించాలని నిర్ణయించారు. వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్సీపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. భూమా కిశోర్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ నాయకులు.. వైసీపీ కండువా కప్పుకొన్నారు



## పట్టణంలోని 3,5 వార్డుల నుండి

# 120 కుటుంబాలు వైసీపీలో చేరిక.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:
అధిక సంఖ్యలో యువత జగనన్న ధైర్యానికి, నాయకత్వానికి, పారదర్శక పాలనకు ఆకర్షితులై టీడీపీ మరియు జనసేన పార్టీని వైఎస్సార్సీపీ వైపు రావడం సంతోషంగా ఉందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల వైసీపీలోకి టీడీపీ మరియు జనసేన నుండి వలసలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోని 3,5 వార్డుల నుండి 120 కుటుంబాలు ఆయా వార్డుల కౌన్సిలర్లు సమ్మద్, అరిఫ్ నాయక్,బషీద్,పైలట్,అధిల్,కరిముల్ల,మబష, నాయకత్వంలో బిలాల్, జాకీర్, అక్రమ్, సోహెల్, మున్నా, హుసేన్ ఖాన్, మహమ్మద్ రఫీ, షంషుద్దీన్, ఫారుక్, జాఫర్, మాబాషలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెల్లువలా తరలి వస్తుంటే రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభంజనం ముందే తెలుస్తుందన్నారు.ఎటువంటి అజెండా లేకుండా కేవలం వారి వ్యక్తిగత అజెండాలతో టీడీపీ, జనసేన, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో వస్తున్నాయని, వారికి ప్రజల గురించిన అజెండా కంటే జగనన్నను ఓడించాలన్న కక్షపూరితమై అజెండాయే ముఖ్యంగా ఉందన్నారు. వారు ప్రజలకు భవిష్యత్తులో ఏమి చేస్తారో చెప్పరని, కేవలం ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ జగనన్న దేవుని దీవెనలు, మీ అందరి ఆశీర్వాదాలతో ముందుకు వెళు_న్నాడని అన్నారు. యువత బ్రతుకితే జగనన్నలాగా బ్రతకాలని ఎవ్వరికీ తలవంచక, తలదించకుండా ధైర్యంగా ఉండాలన్న ఉద్దేశంతో వైసీపీలోకి రావడం అభినందనీయం అన్నారు. జగనన్నను ఢీ కొట్టాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు అంతా కలికట్టుగా వచ్చినా ఎవ్వరు ఏ శక్తి ఏమి చేయలేవన్నారు. దీనిని బట్టి చూస్తే జగనన్న ఎంత భలవంతుడో అర్థం అవుతుందన్నారు. అలాగే నంద్యాలలో శిల్పాకుటుంబాన్ని ఓడించేందుకు అనేక శక్తులు ఏకం అవుతున్నాయని, తమను నాన్లోకల్ అంటూ చెప్పడం ఎంత వరకు సమంజసమో ప్రజలు తెలుసుకోవాలన్నారు. నంద్యాలలో గత 30 సంవత్సరాల నుండి ఉంటూ రాజకీయంగా, సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని, మీ అందరి ఆశీర్వాదాలతో నేడు మీ బిడ్డ శిల్పారవిరెడ్డి సేవలందిస్తున్నాడన్నారు. శిల్పాకుటుంబం బయటివారని ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. వైఎస్సార్సీపీలో ఉన్న ప్రతి ఒక్కరు సమానమేనని ఎటువంటి తేడాలు, తారతమ్యాలు లేవన్నారు. తాను కేవలం మీ అందరి తరుపున ప్రతినిధిగా మీ గళం వినిపించే వాడినన్నారు. శిల్పాకుటుంబం, శిల్పాకార్యాలయం, ఇళ్లు ఎప్పుడు మీకు స్వాగతం పలుకుతుందని, ఎటువంటి సమస్య ఉన్నా నిర్భయంగా రావచ్చని తెలిపారు. తనపై సీనియర్ నాయకులు పోటీ చేస్తూ ప్రజల వద్దకు వెళ్తూ ఉన్న సందర్భంలో టీడీపీ నాయకులను నంద్యాలకు ఏమి చేశారో చెప్పాలని అడగగా వారు చెబుతున్న సమాధానం ఒక్కటేనని, అది ఇప్పుడు నుండి చేస్తాం ఈ సారి తమకు ఓటు వేయాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నంద్యాల ప్రజలకు టీడీపీ సీనియర్ నాయకునికి అనేక సార్లు అధికారం, పదవులను అందించినా నంద్యాలకు చేసింది ఏమీ లేదన్నారు. మనమందరం ఒకే కుటుంబంగా ఉంటూ రానున్న ఎన్నికల్లో కృషిచేయాలని, కేవలం 45 రోజులు కష్టపడితే వచ్చే 5 సంవత్సరాలు మీకు సేవచేసేందుకు సిద్ధంగా తాను ఉంటానని తెలిపారు.



## శ్రీకృష్ణ దేవాలయంలో ఉన్న ఆవులకు దాన ఇస్తామని మానవత్వం చాటుకున్న ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:
నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లో ఉన్న శ్రీకృష్ణుని టెంపుల్ లో ఈ రోజు ఉదయం షార్ట్ సర్క్యూట్ వల్ల గడ్డివాము కాలిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని వాటిని పరిశీలించి అక్కడున్న వారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీకృష్ణ టెంపుల్ లో ఆవులకు దాన కాలిపోవడంతో దానా లేక ఇబ్బందులు పడుతున్న ఆవులకు కావలసిన దాన ఇస్తానని మానవత్వం చాటుకున్న ఎన్ఎండి ఫిరోజ్ . ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులు మరియు శ్రీకృష్ణ టెంపుల్ నిర్వాహకులు ఎన్ఎండి ఫిరోజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హత్నూర మండల దివ్యాంగులకై దిక్సూచి యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడి

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ చార్మినార్ ఎక్స్ ప్రెస్ ప్రజా ప్రతినిధి శివకుమార్ మార్చి 4 :దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గానికి సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టిన దివ్యాంగుల సదరం క్యాంపు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. సిరిపుర గ్రామానికి చెందిన సంగన్న గారి వీర గౌడ్ గత మూడు సంవత్సరాలుగా మీ సేవ చుట్టూ తిరుగుతున్న స్లాట్ బుక్ కాకపోవడంతో సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఇంటికి వెళ్లి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా గత కొన్ని సంవత్సరాలుగా దివ్యాంగుల గురించి సంస్థ అధ్యక్షుడు శివశంకర్ రావు చేస్తున్న కృషిని అభినందించారు. దివ్యాంగులకు ప్రతి నెల 2000 నుంచి 3000 వరకు మందులు కోసం ఖర్చయితాయని సదరం సర్టిఫికెట్ ఇవ్వడం వల్ల జీవితాంతం పెన్షన్ వచ్చి వేరొకరి పైన ఆధారపడకుండ.బతికే అవకాశాన్ని సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారు కల్పించడం అభినందనీయమన్నారు. మొదటి రోజులో భాగంగా సిరిపుర, తెల్ల రాళ్ల తండ, గోవిందరాజు పల్లి, లింగాపూర్ గ్రామాల నుండి 12 మంది దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, డిసిసిబి అధ్యక్షులు దుర్గారెడ్డి, సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి.వి.శివ శివశంకర్ రావు, వెంకట్ రెడ్డి,మచ్చ నరేందర్, నరోత్తం రెడ్డి. సారా పండు గౌడ్, సాయి కుమార్ గౌడ్, బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ సంకల్ప పత్రాలను విద్యార్థులకు అందజేత

## - .విద్యాధికారి రాధా కిషన్..

మార్చి 04 కొల్చారం మండలం ప్రతినిధి శ్రీశైలం..
మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో రాబోయే లోకసభ ఎన్నికలలో పోలింగ్ శాతం జిల్లావ్యాప్తంగా పెంచడమే లక్ష్యంగా అన్ని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులు కచ్చితంగా ఓటేసే విధంగా"తెలంగాణ ఓటరు సంకల్ప పత్రాలను"జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ చేతుల మీదుగా అందజేసినట్లు జడ్పిహెచ్ఎస్ రంగంపేట ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలియజేశారు గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ జిల్లా వ్యాప్తంగా గౌరవ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం వలన జిల్లా వ్యాప్తంగా మెరుగైన పోలింగ్ శాతం నమోదైనందున ఈ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా అమలుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించినట్లు వారు తెలియజేశారు విద్యార్థులు తప్పనిసరిగా వారి తల్లిదండ్రులకు అందించి వారి సంతకంతో కూడిన పత్రాలను ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అకాడమీక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న - ఎల్లమ్మ ఆశీస్సులు ఉండాలి

**- నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా - నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

4 మార్చి మెదక్ జిల్లా ప్రతినిధి
మల్లన్న – ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట మండలం లోని మిర్జాపల్లి గ్రామం లోని మల్లన్న – ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బయ్యారం మండల కేంద్రంలో ప్రజా పాలన సేవ కేంద్రం ఏర్పాటు.

బయ్యారం
–బయ్యారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది, ఎమ్ పి డీ ఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీ లు అమలుపరిచేందుకు మండలంలోని ఈ సేవ కేంద్రం ఉపయోగపడుతుందని, ఇంత వరకు దరఖాస్తు చేసుకొని వారు,దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఏమైనా తప్పులు దొర్లితే వాటినీ సరి చేసుకోండి, దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

# ఆర్యవైశ్య,బలిజ,బ్రాహ్మణ ఓటర్లు ఎటువైపో.. విజయం అటువైపే

**-రాజకీయ స్వాతంత్ర్యం రాని మూడు సామాజిక వర్గాలు. -వైసిపి,తెలుగుదేశం కు చెక్ పెట్టనున్నారా.?**
**-ఓట్లు మావి...పదవులు మీకా. -పన్నులు మావి...సంక్షేమం మీకా.**
**-ఆలోచనలో పడ్డారు మూడు సామాజిక వర్గాలు.**
**-డబ్బుకు, తాయిలాల కు లొంగని సామాజిక వర్గాలు.-మూడు సామాజిక వర్గాల్లో లక్ష ఓటర్లు ఎటువైపో.**
**-బిజెపి బరిలో ఉంటే ఆ పార్టీకి మద్దతు.**
**-నేతల భవితవ్యం తేల్చే మూడు సామాజిక వర్గాలు కీలకంగా మారనున్నాయా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 04:
స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మూడు సామాజిక వర్గాల నాయకులే అందలం ఎక్కుతున్నారు.రాజకీయాల్లో తరాలు మారుతున్నా కొందరికే పదవులు దక్కుతున్నాయి.ప్రధాన సామాజిక వర్గాల్లో రెండు సామాజిక వర్గాలు కీలకంగా ఉన్నా ఆయా సామాజిక వర్గాల్లో డబ్బు ఖర్చు,ధైర్యం గా ముందుకు రాకపోవడంతో కొన్ని సామాజిక వర్గాలు చెప్పిందే వేదం,చేసిందే శాసనము గా మారిపోతుంది.దేవుడికి పల్లకీ మోసిన విధంగానే మూడు సామాజిక వర్గాలు కష్టపడి పనిచేసిన ఉన్నత పదవులు దక్కడం లేదు.వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు గుణపాఠం చెపితే కానీ మా సామాజిక వర్గాలకు గుర్తింపు వుండదని భావిస్తున్నారు.మరోవైపు బిజెపి పార్టీ అభ్యర్థులు పోటీలో వుంటే ఆ అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించే దిశగా వున్నట్టు సమాచారం.వివరాల్లోకి వెళితే దేశంలో నంద్యాలకు రాజకీయంగా పెద్ద చరిత్ర వుంది.రాష్ట్రపతి,ప్రధాని,మంత్రులు,ఇలా ఎన్నో పదవులు పొందినవారు ఎందరో ఉన్నారు.అనాదిగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాజకీయంగా రెడ్డి,మైనార్టీ,కమ్మ సామాజిక వర్గాలే పదవులు పొందుతున్నాయి.ఓట్ల రేటింగ్ లో నంద్యాలలో మైనార్టీ,బలిజ,ఆర్యవైశ్య కులాల ఓట్లు అధికంగా ఉన్నాయి.బలిజ,ఆర్యవైశ్య,బ్రాహ్మణ ఓట్లు దాదాపు లక్ష పైనే వున్నాయి.నాటి నుంచి నేటి వరకు ఈ మూడు సామాజిక వర్గాలను నేతలు చిన్నచూపు చూస్తూ ఉన్నత పదవులు రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి.ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీలు ప్రకటించినా రెడ్డి,మైనార్టీ,కమ్మ సామాజిక వర్గాలకే కేటాయిస్తున్న విషయం అందరికి తెలిసిందే.రాష్ట్రంలో మచ్చుక బలిజ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు ఉన్నత పదవులు భూతద్దంలో చూసినా కనిపించదు.ఆసక్తి వుంది రాజకీయాల్లోకి వచ్చినా కొందరు నేతలు వారికి పదవులు రాకుండా అడ్డుపడుతున్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అన్ని పార్టీలకు ఓట్లు వేయడం తప్ప పదవులు




పొందిన దాఖలాలు కనిపించడం లేదు.ప్రభుత్వానికి పన్నులు కడుతు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావు,ఉద్యోగాలు,రాజకీయ పదవులు రాకపోవడం ఈ సామాజిక వర్గాలు చేసుకున్న పాపం.ఎన్నికల్లో డబ్బు,తాయిలాలకి ఆశపడని సామాజిక వర్గాలు.ఇటీవల జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో ఒకే వార్డులో ఆర్యవైశ్య కులానికి చెందిన ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ లో నిలబడితే ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెట్టినా మీడియా,ప్రజా భలం వుండడంతో రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్నా అధికార పార్టీ అభ్యర్థిని మట్టి జరిపించి దాదాపు 650 ఓట్ల మెజారిటీ తెచ్చుకొని రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిలో పడ్డారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల లోని ఈ మూడు సామాజిక వర్గాలు ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది.నోటిఫికేషన్ వచ్చే లోపు స్వతంత్ర అభ్యర్థి బరిలో ఎవరినైనా బరిలోకి దింపి మూడు సామాజిక వర్గాలు గోప్యంగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.నాయకులు ఇప్పటికే కొందరు ఆశావహులు భారీ నజరానాలు ఇచ్చేందుకు భారీగా పావులు కదుపుతున్నా డబ్బు కంటే మాకు విలువ గొప్పదని మోకాన్నే చెప్పినట్టు తెలుస్తోంది.నంద్యాలలో దాదాపు 40 ఏళ్లుగా రెండు పార్టీల్లో నాయకుల విజయానికి పాటు పడినా సరైన గుర్తింపు,పదవులు దక్కలేదని ఆలోచన పడ్డట్టు తెలుస్తోంది.ఎన్నికల్లో రెండు పార్టీల నాయకులను చూసాము,ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి కి ఈ మూడు సామాజిక వర్గాలకు చెందిన కొందరు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది.ఈ మూడు సామాజిక వర్గాలు స్వయంకృషితో వ్యాపారాలు,ఉద్యోగాలు చేసుకుంటూ ఎవరి వద్ద చెయ్యి చాచకుండా తలెత్తి బతుకుతున్నారు.దాన,ధర్నాలు,గొడవలకు దూరంగా వుండే ఈ సామాజిక వర్గాల ఓట్లు కీలకంగా మారనున్నాయి.ఈ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ఓట్లు వేస్తారో లేదో వేచి చూడాలి.మన సత్తా పార్టీలకు తెలియాలంటే ఒక్కసారి ఆ పార్టీలకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుంది.ఆలోచన మీది,భవిషత్తు మీది,ఆలోచించండి.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి ఒక నెల జైలు 2000 జరిమాన.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:




నంద్యాల జిల్లా ఎస్పీకె .రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ సి ఐ రమేష్ బాబు ఎస్సై లు వెంకటరెడ్డి మరియు నగీన 01.3.2024 తేదీన ఆళ్లగడ్డ పట్టణంలో పాత బస్టాండ్ నందు వాహనములు తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టు పడగా సదరు వ్యక్తిని విచారించి అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి ఆళ్లగడ్డ కోర్టు ఇన్చార్జి జడ్జి అయిన కోయిలకుంట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పెట్టగా సదరు ముద్దాయికి ఒక నెల జైలు శిక్ష మరియు 2000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది.పట్టుబడిన వ్యక్తి వివరాలు డి.సుమిత్ర బాబు, S/o ఓబులేసు వయస్సు 27 సంవత్సరాలు ఆళ్లగడ్డ టౌన్ ఒక నెల జైలు శిక్ష 2000 జరిమాన

# న్యూసెన్స్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్ ఏడు రోజులు జైలు శిక్ష.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి04:




నంద్యాల టౌన్ చాంద్ బాడ వీధి, ఫాతిమా స్కూల్ సమీపము వద్ద నంద్యాల టౌన్ , నడిగడ్డ వీధికి చెందిన షేక్ మహబూబ్, అనే వ్యక్తి మద్యం త్రాగి అటుగా వెళ్ళే వాహనాలకు,ప్రజలకు ఆటంకం కలిగిస్తూ ఆడవారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉన్నందున నంద్యాల 1 టౌన్ గస్తీ సిబ్బంది అతనిని అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాంభూపాల్ రెడ్డి వారి వద్ద హాజరు పరచగా అతనికి 7 రోజుల రిమాండ్ విధించడమైనది. కావున నంద్యాల 1 టౌన్ పరిధి లో ప్రజా శాంతికి భంగం కలిగేలా ప్రవర్తిస్తూ, ఆడవారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లైతే పోలీస్ వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

# షాదిక్ నగర్‌లో డోర్ టు డోర్ ప్రచారం

**- శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:



నంద్యాలలో టౌన్ 29 వార్డ్ షాదిక్ నగర్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించడం జరిగిందని నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.

ఈ సందర్భంగా 29వ వార్డు టిడిపి ఇన్చార్జ్ మంజుల సుబ్బరాయుడు , మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. అలాగే ఈ వైఎస్ఆర్సిపి పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు చిన్నచిన్న రోడ్లు చిన్న చిన్న కాలువలు వేసుకుని పెద్ద పెద్ద శిలాఫలకాలు వేసుకునే ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని కాబట్టి ఈ రావణాసుని పాలన నుంచి విముక్తి పొందాలంటే రాముని పాలన (చంద్రబాబు పాలన) రావాలని అన్నారు . నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్ ఎం డి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటే మన నంద్యాల మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు

# అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పక్కాగా లెక్క కట్టండి.

**-ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ నిబందలను పటిష్టంగా అమలు పరచండి. -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 04:
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చు వివరాలను పక్కగా లెక్క కట్టి రికార్డుల్లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ బృంద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో సాధారణ ఎన్నికలు -2024లో భాగంగా ఎంసిసిటీ, ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి టీంలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ నిబందలను పటిష్టంగా అమలు చేసి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలను పక్కగా లెక్క కట్టి రికార్డుల్లో నమోదు చేయాలని అన్ని బృందాల అధికారులను ఆదేశించారు. ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీమ్ అధికారుల పాత్ర కీలకమైందని... పార్లమెంటరీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 95 లక్షల



రూపాయలకు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షల రూపాయలకు సీలింగ్ చేయబడిందని ఈ మేరకు భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకలను తు.చ తప్పక పాటించి విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఆయా టీంల అధికారులు అన్ని విధాల సన్నద్ధమై ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలన్నారు.
ఓటర్లను మభ్య పెట్టే.. ఎలాంటి చర్యలనైనా ఎంసీసీ నిబంధనల ఉల్లంఘన క్రింద పరిగణించాల్సి ఉంటుందన్నారు. డబ్బులు పంచినా, తీసుకున్నా నేరం క్రింద కేసు చేయవచ్చన్నారు. అలాగే లిక్కర్ పంపిణీ, ఇతర కానుకల పంపిణీ జరగకుండా చూసే బాధ్యత ఎంసీసీ నోడల్ అధికారులదైనప్పటికి... అందుకు సంబంధించిన సామగ్రి రవాణాను అడ్డుకొని సీజ్ చేయడంలో %జూమీ% ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వర్తించే అధికారులు బాధ్యతగా చర్యలు చేపట్టాలన్నారు. సీజర్ మేనేజ్మెంట్ పై అవగాహన పెంచుకుని.. ఎన్నికల నిర్వహణ నియమావళిని పక్కాగా పాటించాలన్నారు. పత్రికల్లో ప్రచురించే పెయిడ్ న్యూస్ పై కూడా దృష్టి సారించడంతోపాటు సోషల్ మీడియాలో ప్రసారమయ్యే అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని జేసి సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని అధికారులందరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని జెసి ఆదేశించారు. ఏ రోజు వచ్చిన ఫిర్యాదులను ఆ రోజే పరిశీలించి రిపోర్టులు ఇవ్వాలన్నారు. ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

# స్పందన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించండి.

**-జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 04:
జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ ఎ.పద్మజ, ఇతర జిల్లా అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నాణ్యతతో పరిష్కారం చూపేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలతో ఎండార్స్ ఇవ్వాలన్నారు. మండల స్థాయిలో వచ్చిన ప్రజా ఫిర్యాదులపై సంబంధిత మండల అధికారులు కూడ పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు
1) నంద్యాల పట్టణంలోని గట్టల నగర్ కు చెందిన ఖాధర్ బి స్థలం విషయంలో తన ముగ్గురు కొడుకులు తనతో గొడవ పడుతున్నారని... సంబంధిత స్థలాన్ని విక్రయించాలని తనపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
2) ప్యాపిలి మండలం కలుచట్ల గ్రామ కాపురస్థురాలు లక్ష్మీదేవి తనకు గ్రామంలో 2.50 ఎకరాల భూమి ఉన్నదని... సంబంధిత భూమి ఆన్లైన్ చేయించి పాస్ పుస్తకం ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
3) నంద్యాల పట్టణానికి చెందిన నరేష్ కుమార్



నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ లో ఆఫీస్ సబార్డినట్ ఉద్యోగం ఖాళీగా వుందని.... ఆ పోస్టు తనకు ఇప్పించి తనను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 105 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విత్ఇన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# 36వ వార్డులో 41 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలపత్రాల పంపిణీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:
పేదల చిరకాల కోరికను కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్మోహన్రెడ్డి ఒక ఇంటి పెద్దగా, అన్నగా, బిడ్డగా బాధ్యతను తీసుకొని నిరుపేదలందరికి సొంత ఇంటి స్థలాలన్ని కేటాయించి అలాగే ఆస్థలాలను వారి పేరున రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని 36వ వార్డు కౌన్సిలర్ నాగినిరవిసింగారెడ్డి పేర్కొన్నారు. వార్డు పరిదిలోని 41 మంది లబ్దిదారులకు ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి మాట్లాడుతూ... జగనన్న ప్రభుత్వంలో పేదలందరికి ఇళ్లు పంపిణీ చేయాలన్న ఒక గొప్ప సదాశయంతో ఇంటి స్థలాలను కేటాయించడమే కాకుండా వారిపేరుమీద ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ విధంగా గతంలో ఏప్రభుత్వం చేయలేదని, తమకు ఇచ్చిన ఇళ్ల రిజిస్ట్రేషన్పత్రాలను తమ పేరున రావడం, భవిషత్తులో అవసరాలను తీర్చేందుకు ఒక భరోసాగా ఉంటాయని లబ్దిదారులు తెలియజేశారు. దశాబ్దాల కాలం నుండి సొంత ఇంటి స్థలాల కోసం ఎదురు చూశామని నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి కృషితో, స్థానిక కౌన్సిలర్ ఎమ్మెల్యే సతీమణి నాగినిరవిసింగారెడ్డి సహకారంతో అందుకోవడం తమ చిరకాల కలతీరిందని లబ్ధి దారులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# నంద్యాలలో త్రాగునీటి సమస్యలేకుండా చేస్తున్నాం.

-ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:
1కోటి 81 లక్షల తో 6లక్షల లీటర్ల సామర్థ్యంతో శ్రీనివాసనగర్ లో నూతన వాటర్ ట్యాంక్ అలాగే 14.5 లక్షలతో సీసీ రోడ్డు,నిర్మాణానికి భూమి పూజ త్వరలో పట్టణంలో మరో రెండు వాటర్ ట్యాంక్ల నిర్మాణం పూర్తి 174కోట్ల వ్యయంతో గోరుకల్లు రిజర్వాయర్ నుండి అమృత్ స్కీం 2.0 త్వరలో ప్రారంభం భవిషత్తులో నంద్యాలలో త్రాగునీటి సమస్యలేకుండా చేస్తామని నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 11వ వార్డులో 14.5లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, అలాగే శ్రీనివాసనగర్ లో 1కోటి 81 లక్షల తో 6లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషాపలి,బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళ, కో ఆప్షన్ సభ్యులు సలాం ముల్ల, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాలకు శాశ్వతంగా అమృత్ త్రాగునీటి పథకాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. దీంతో నంద్యాల ప్రజల త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్లో 5లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ పూర్తి శిథిలావస్థలో ఉన్న పరిస్థితిలో ఆ వాటర్ ట్యాంక్ ను తొలగించి నేడు నూతనంగా భవిషత్తును దృష్టిలో ఉంచుకొని 6లక్షల లీటర్ల నీటిసామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేపట్టామని తెలిపారు. అలాగే పట్టణంలోని రాయల్ కాంపోండ్, హరిజనవాడలో నూతన వాటర్ ట్యాంక్ ల నిర్మాణాలు చేపడుతున్నామని వాటిని త్వరలో ప్రజల త్రాగునీటి సరఫరా చేసేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్ నుండి నీటిని సరఫరా చేసేందుకు అమృత్ స్కీం 1.0 ను 154కోట్ల వ్యయంతో పూర్తి చేయడం జరిగిందని, నంద్యాల పట్టణ విస్తరణలో భాగంగా భవిషత్తును దృష్టిలో ఉంచుకొని గోరుకల్లు రిజర్వాయర్ నుండి నంద్యాల చుట్టు ప్రక్కల, అలాగే నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలలో త్రాగునీటిని సరఫరా చేసేందుకు 174కోట్లతో అమృత్ స్కీం 2.0కు సంబంధించిన నిధులు మంజూరు కాబడ్డాయని, అన్ని ప్రక్రియలు పూర్తి అయిన తర్వాత ప్రారభించడం జరుగుతుందని తెలిపారు. దాదాపుగా అమృత్ స్కీం పథకాలకు సంబంధించి 328కోట్ల రూపాయలను వెచ్చించి ప్రజల శాశ్వత నీటి కష్టాలను తీర్చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో దేశం సుధాకర్ రెడ్డి,మిద్దె రఘురాం,దామోదర్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,జెపి వెంకటేశ్వర స్వామి,వెంకటరెడ్డి,ఆంధ్ర మెడికల్ రమేష్, డా,సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# శివ స్వాములకు అన్నదానం...
# పూర్వ జన్మ సుకృతం

**-500 మందికి అన్నదానం. -అన్నం వడ్డించి...విస్తారాకులు తీసిన నంద్యాల బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.**

**-శివ స్వాముల సేవ మహాభాగ్యం.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 04:
మహా శివరాత్రి పండుగ ను పురస్కరించుకొని శివ స్వాములకు అన్నదానం చేయడం పూర్వ జన్మ సుకృతం అని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.నంద్యాల పట్టణం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివ స్వాములకు గుండాల మధుసూధన్ రావు ( అభిరుచి మధు) సతీమణి మాధవీ లత,కుమారులు మనీష్ చౌదరి,శ్రీకర్ చౌదరి,తల్లి శేషమ్మ ల అధ్వర్యంలో 500 మంది శివ స్వాములకు అన్నదానం చేశారు.అభిరుచి మదు స్వాములకు స్వయంగా వడ్డించి,బిక్ష తీసుకున్న స్వాముల విస్తరలను స్వయంగా తీసి,గంపలో మోసి బయటవేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవ నందులకు నిలయమైన నంద్యాల లో ఉన్నవారందరూ అదృష్టవంతులు అన్నారు.నంద్యాల చుట్టూ శైవ క్షేత్రాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.ప్రధానంగా శ్రీశైలం,మహానంది పుణ్య క్షేత్రాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.మహా శివరాత్రి పండుగ కు కర్ణాటక,తమిళనాడు కు చెందిన భక్తులు అనేక మంది నడుచుకుంటూ వస్తారని అన్నారు.కాళ్ళకు బొబ్బలు ఎక్కుతున్నా,సంచిపట్టలు కట్టుకొని కాలినడకన స్వామివారిని దర్శించుకుంటారని అన్నారు. అలాంటి శివ భక్తులకు అన్నదానం చేయడం పూర్వ జన్మ సుకృతం అన్నారు.శివ స్వాముల సేవ చేసుకునే భాగ్యం లభించడం ఆనందంగా ఉందని అన్నారు.

# బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వివాదాలపై విచారణ జరపాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:
బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలురు) జరుగుతున్న వివాదాలపై , పాఠశాల ఉపాధ్యాయులు మాధవ స్వామీ , రాజునాయక్ , యాగంటప్పలపై విద్యార్థుల నుండి వచ్చిన ఆరోపనలు , వాస్తవ వాస్తవాలపై విచారణ జరిపి బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకుందాం అంటూ సోమవారం రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ నేతలు జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌ. శ్రీనివాసులు కి , డీఈఓ సుధాకర్ రెడ్డి కి నేతలు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా డెమొక్రటిక్ విద్యార్థి , యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ , నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్టీఎఫ్) జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న , ఆలిండియా యూత్ లీగ్ (ఏఐవైఎల్) రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు. మాట్లాడుతూ నంద్యాల జిల్లా బనగానపల్లె,కొండపేట బాయ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వివాదాలకు నిలయంగా మారిందని టీచర్ల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరులో విద్యార్థులు సతమతమవుతున్నరని,అదే స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ లుగా విధులు నిర్వహిస్తున్న బి.మాధవ స్వామి,రాజు నాయక్,యాగంటప్ప మీద అనేక ఆరోపణలు వచ్చిన కూడా అక్కడ నుంచి బదిలీలు కాకుండా గత 7 సంవత్సరలుగా అదే స్కూల్ నందు అవే సీట్లకు ఫెవికిక్ వేసుకొని కుర్చీలకు అతుక్కుపోయి విధులు నిర్వహిస్తున్నారని,మాధవ స్వామి అనే వ్యక్తి స్కూల్ సంబంధించిన నాడు నేడు కార్యక్రమం మీద వచ్చే నిధులు మొత్తం స్వాహా చేయడానికి అతనికి అనుకూలం ఉండే వ్యక్తులకు మాత్రమే కాంట్రాక్టులు ఇవ్వాలని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలి మీద వత్తిడి తీసుకోరావడం జరుగిందని,గత 7 సంవత్సరల కిందట ఎటువంటి ఆస్తులు లేని మాధవ స్వామి కేవలం 7 సంవత్సరలలోనే లక్షల రూపాయల డబ్బులు ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం మరియు స్కూల్ లో జరిగే అభివృద్ధి పనులలో తనకు కమిషన్ ఇచ్చే వారికి మాత్రమే కాంట్రాక్టులు ఇచ్చి లక్షల రూపాయల డబ్బులు సంపాదించారని , మాధవ స్వామి, రాజునాయక్ స్కూల్ కి హాజరై హాజరు వేసుకొని బయటకు వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో ఎటువంటి సమయం మరియు సంతకాలు పెట్టకుండా వారికి ఇష్టం వచ్చినప్పుడు బయటకు పోయి స్కూల్ సమయం ముగిస్తున్న సమయంలో స్కూల్ కి హాజరవుతున్నారని,స్కూల్ హెచ్ఎం ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగితే మేము ఉపాధ్యాయ సంఘాల నాయకులము అంటూ మాకు ఇష్టం వచ్చినపుడు వస్తాం నువ్వు ఎవ్వరు మమ్మలి అడగడానికి అంటూ నియంతృత్వ ధోరణితో మాట్లాడుతూన్నారని,గత సంవత్సరం అనగా 2023 లో నవంబర్ నెలలో విశాఖ ఉక్కు కు మద్దతుగా విద్యార్థి సంఘాలు నిర్వహించిన బంద్ కార్యక్రమంలో స్కూల్ ఆవరణంలో విద్యార్థులందరిని పోగు చేసుకొని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలి మీద అసత్య ప్రచారం చేస్తూ హెచ్ఎం డౌన్ డౌన్ అంటూ ధర్నా కార్యక్రమం నిర్వహించిన మాధవ స్వామి పై జిల్లా విద్యా శాఖ అధికారులు అతడిని సస్పెండ్ చేయగా తిరిగి ఒక నెల తర్వాత అదే స్కూల్ నందు పోస్టింగ్ తీసుకోవడం జరిగిందని,ఒక ఉపాధ్యాడిని సస్పెండ్ చేసిన తర్వాత తిరిగి అదే స్థానంలో అక్కడే పోస్టింగ్ ఇవ్వడం విడ్డురంగా ఉందని,మాధవ స్వామి ఆస్తులపై ఏసీబీ అధికారులతో విచారణ జరపాలని,స్కూల్ అసిస్టెంట్ రాజు నాయక్ ఐతే ఆయన గత రెండు సంవత్సరాలుగా ఆయన సర్వీస్ రిజిస్టర్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అధికారికంగా విధులు నిర్వహిస్తున్నాడని,మాధవ స్వామి మరియు రాజు నాయక్ సెలవులు అధికంగా తీసుకోవడంతో ఈ విషయం బయట పడుతుందని అనే నెపంతో 2022 సంవత్సరంలో అటెండెన్స్ రిజిస్టర్ ను కూడా చించివేయడం జరిగిందని.రాజు నాయక్ అనే స్కూల్




అసిస్టెంట్ ప్రతి నిత్యం మద్యం సేవించి స్కూల్ నందు విధులు నిర్వహిస్తూ విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తించే వాడని,స్కూల్ అసిస్టెంట్ యాగంటప్ప గతంలో ఒక విద్యార్థినితో అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారి తల్లిదండ్రులు కూడా అతనిపై దాడి చేయడానికి వస్తే రాజకీయ అండదండలతో మరియు డబ్బ అహంకారంతో ఆ సమస్యను కూడా బయటకు పొక్కకుండా మ్యానేజ్ చేసుకున్నాడని వారు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ఉన్నత మనసుతో విద్యా వ్యవస్థను నాడు-నేడు మరియు ఇంగ్లీష్ విద్యా ద్వారా ప్రభుత్వ పాఠశాలలను పట్టిష్టం చేస్తుంటే బనగానపల్లె కొండపేట లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ లుగా విధులు నిర్వహిస్తున్న మాధవస్వామి,రాజు నాయక్,యాగంటప్ప లు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా తయారయారని,వెంటనే వీరిని సస్పెండ్ చేసి సస్పెండ్ పూర్తయిన తర్వాత వేరే దూర ప్రాంతాలలో ఉన్న స్కూల్ కి ట్రాన్సఫర్ చేయాలని వారు నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులుకి మరియు జిల్లా విద్య శాఖ అధికారి సుధాకర్ రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నాయక్,సుబ్బు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరపు వెంకన్న మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు

**- నెమ్మాది వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట టౌన్ ప్రతినిధి మార్చి :04
రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మైలారపు వెంకన్న మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు ప్రభుత్వ వైద్యశాల లోనీ మార్చురీ లో వెంకన్న పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అద్వర్యంలో ఉద్యమానికి నాయకత్వం వహించి పోరు బాటలో ముందు ఉండేవాడని అన్నారు.తాను పనిచేసే స్కూల్ పట్ల శ్రద్ధ వహించి నిరంతరం విద్యార్థుల కొరకు ప్రతీ రోజూ డ్యూటీ లో ముందు వుండేవారని, వామపక్ష, అభ్యుదయ భావాలు కలిగి తరగతి గదులలో దేశ భవిష్యత్ దాగి ఉందని నమ్మి ఐక్యత పోరాటాన్ని ఎంచుకుని యుటిఎఫ్ సంఘము లో ముందు బాగాన ఉండే వారని అయన కొనియాడారు.పిల్లలతో పాట ఉపాధ్యాయులకు వచ్చే ప్రతీ సమస్యకు పరిష్కారం చూపే వారని అయన అన్నారు.వారి కుటుంభానికి ప్రగాడ సంథాపం,



సానుభూతిని తెలిపారు.రేపు జరిగే అంత్యక్రియలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలువెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి రాష్ట్ర నాయకులు సిహెచ్ రాములు హాజరవుతున్నట్లు తెలిపారు.శ్రద్ధాంజలి ఘటించిన వారిలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సొంబాబు, అనీల్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,రిటైర్డ్ పిడి వీరన్న, సయ్యద్,పిఆర్టియు జిల్లా నాయకులు సత్యనారాయణ , డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు జే నర్సింహా,వివిధ ప్రజా సంఘాల నాయకులు ఖమ్మంపాటి అంతయ్య,రాము తదితరులు ఉన్నారు.



# రోజు రోజుకు నంద్యాలలో ఖాళీ అవుతున్న వైసీపీ..

**- వరదలా పోటెత్తుతున్న టిడిపి.**

**-8 వార్డు ఉప్పరపేట వైఎస్సార్సీపీ నుంచి టిడిపిలో చేరిన యువకులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 04:
నంద్యాల టౌన్ 8 వార్డ్ ఉప్పరి పేట నుంచి 50 కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.ఈ సందర్భంగా 8 వార్డ్ టిడిపి ఇంచార్జ్ ఉప్పరి సురేష్ కుమార్ , ఉప్పరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైఎస్ఆర్సిపి ని వీడి టిడిపిలో చేరినట్లు వారికి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు . నంద్యాలలో రోజురోజుకు వైఎస్ఆర్సిపి చరిష్మా తగ్గిపోతుందని గ్రహించి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రతి వార్డుకు ఏజెంట్లను ఏర్పాటు చేసి టిడిపి నాయకులను వివిధ ప్రలోభాలకు కురిచేస్తూ వారి వైపు తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని కానీ యువకులు మటుకు వైఎస్సార్సీపీలో చేరే ప్రసక్తి లేదు మేము టిడిపి వెంటనే ఉంటామని టిడిపి వైపు వారు అడుగులు వేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు . అలాగే యువకులు టిడిపి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై , వైఎస్ఆర్సిపి యువకులకు చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ టిడిపిలో చేరుతున్నారని 2024లో చంద్రబాబు నాయుడు ని సీఎం చేసుకోని నంద్యాలలో ఫరూక్ ని ఎమ్మెల్యే చేసుకోవాలనే సంకల్పంతో చేరుతున్నట్లు తెలిపారు.

# నంద్యాలలో వైసీపీకి భారీ షాక్...

**-6 వార్డు నుంచి టిడిపిలోకి జాయిన్ అయినా వైసీపీ నాయకులు.**

**-వైసీపీలో కనుమరుగవుతున్న యువత.**



నంద్యాల టౌన్ 6 వార్డు వైసిపి నాయకులు భారీగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి , మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారని తెలియజేశారు.

ఈ సందర్భంగా కామిని మల్లికార్జున , చెన్నం శెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు భరతం చంద్రుడు , షేక్ అబ్బాస్ , షేక్ మైముల్లా , రఫీ , శేఖరు , చిలకల నరసింహ తో పాటు 150 కుటుంబాలు వైసీపీని వీడి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి , మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి టిడిపిలో చేరారు వారికి టీడీపీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నంద్యాలను ఏలుతున్న శిల్ప కుటుంబం నంద్యాలకు ఏమి చేయలేదని వారిని నమ్ముకున్న వారిని కూడా నట్టేట ముంచేసిందని టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీలో చేసింది ఏమీ లేదని అన్నారు. అలాగే యువత వైసిపిని నమ్మడం లేదని జాబ్ క్యాలెండర్ అని ప్రతి ఏటా జాబులు ఇస్తామని చెప్పిన వైసీపీ ఇప్పుడు ఇవ్వకపోవడంతో నిరుద్యోగ యువత భారీగా టిడిపికి మద్దతు తెలియజేస్తుందని అన్నారు ఈ వైఎస్ఆర్సిపి అరాచక పాలన పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు సీఎం కావాలని ఎన్ఎండి ఫరూక్ నంద్యాల ఎమ్మెల్యేగా మనం గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.







# నంద్యాల తెలుగుదేశం పార్టీకి బ్రాండ్ అంబాసిడర్

# ఎన్.ఎం.డి.ఫారూక్

- అధికారం ఉన్నా..లేకపోయినా పార్టీని నమ్ముకున్న సీనియర్ నేత.
- మంత్రి పదవులు... డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్సీ పదవులు పొందిన ఏకైక మైనార్టీ నాయకుడు.
- 2024 ఎన్నికల్లో టిడిపి అసెంబ్లీ బరిలో ఎన్ ఎండి ఫారుక్.
- అన్ని సామాజిక వర్గాల్లో మంచి పేరున్న నేత.
- అందరివాడు సీనియర్ టిడిపి నేత ఎన్.ఎం.డి.ఫరూక్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 04:

రాజకీయాల్లో అధికారం కోసం పార్టీలు మారే నాయకులను చూస్తున్నాం.రాజకీయనేతలు ఎన్నికల ముందు అధికారంలోకి ఏ పార్టీ వస్తుందో విశ్లేషించి ఆ పార్టీలోకి వెళ్ళడం పరిపాటిగా మారిపోయింది.దేశంలో ఏ పార్టీలో చూసినా నాయకులు పార్టీలు మారిన వారిని చూస్తున్నాం.నమ్ముకున్న పార్టీ అధికారంలో ఉన్నా,పార్టీ అధికారంలోకి లేకపోయినా పార్టీని నమ్ముకున్న రాష్ట్రంలో ఏకైక సీనియర్ మైనార్టీ నాయకుడు ఎన్.ఎం.డి.ఫరూక్.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీని నమ్ముకున్నారు.2004 నుంచి నేటివరకు తెలుగుదేశం పార్టీలో విజయాలు,అపజయాలు జరిగిన విషయం తెలిసిందే.పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా పార్టీ మారకుండా అధిష్టానం చెప్పినట్లు నడుచుకుంటూ వస్తున్నారు. 2009 లో 2017 ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు పోటీలో తప్పుకొని మరొకరికి త్యాగం చేశారు.2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎన్.హెచ్.భాస్కర్ రెడ్డి నీ పోటీలో నిలబడి పరాజయం పొందారు.2017 ఉపఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారు.సీనియర్ నాయకుడు,పెద్ద మనసు వుండడంతో అధిష్టానం ఆదేశాలు శిరసావహించి పార్టీ కోసం కృషిచేశారు.స్వర్గీయ నందమూరి తారకరామారావు 1983 లో తెలుగుదేశం పార్టీ నీ స్థాపించడం,కాంగ్రెస్ పాలనలో పడిన కష్టాలనుంచి విముక్తి చేయాలని పలు సంక్షేమ పథకాలు తీసుకొని రావడంతో భారీ విజయం సాధించింది.సినీనటుడు, నందమూరి తారక రామారావు నంద్యాల అసెంబ్లీ టికెట్టు ఎన్.ఎం.డి.ఫరూక్ కు కేటాయించడం మొదటి సారి ఎమ్మెల్యే గా గెలుపొందారు.1985,1999 లో మొత్తం మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందడం తో మంత్రి పదవులతో పాటు,డిప్యూటీ స్పీకర్ ,ఎమ్మెల్సీ గా ఎన్నో పదవులు పొందారు.నంద్యాలలో ఆయన హయాంలో ప్రజలు ఇబ్బందులు కల్గకుండా చిన్న చెరువు,పెద్ద చెరువు అభివృద్ధికి కృషి చేశారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో 14 వాటర్ ట్యాంకు లు ,సి,సి.రోడ్లు రావడానికి కృషి చేశారు.రాజకీయంగా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.నంద్యాల ప్రజలకు గతంలో శ్రీనివాస నగర్ నుంచి ఆత్మకూరు,మహానంది వైపు వెళ్ళాలంటే ఎంతో ఇబ్బందులు పడేవారు.ప్రజల ఇబ్బందులు గమనించిన ఫరూక్ శ్రీనివాస నగర్ ప్రాంతంలో ఉన్న స్థలాన్ని ప్రభుత్వానికి పెద్ద మనసు చేసుకొని ఇవ్వడంతో శ్రీనివాస నగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు ప్రభుత్వం రోడ్డు సౌకర్యం కల్పించడంతో అందరి సమస్యలు తీరిపోవడంతో బాలాజీ కాంప్లెక్స్,ఫరూక్ నగర్ తో పాటు ఎన్నో కాలనీలు వెలిశాయి.నంద్యాల పట్టణం అన్ని వర్గాలకు కేంద్రబిందువు కావడంతో పట్టణ జనాభా పెరిగిపోయింది.ఈ నేపథ్యంలోనే పద్మావతి నగర్ ఏర్పాటు కావడంతో మున్సిపల్ కార్యాలయం వెళ్లడానికి మరలా ఫరూక్ సొంత స్థలం ఇవ్వడంతో రహదారి మార్గం సుగమం అయింది.ఎన్నో పదవులు వచ్చినా అన్ని సామాజిక వర్గాల ప్రజలతో మమేకమయ్యేవారు.2004 ఎన్నికల్లో శిల్పా మోహన్ రెడ్డి ఎన్నికల్లో కి రావడంతో కాంగ్రెస్ పార్టీ తరుపున 2004,2009 ఎన్నికల్లో విజయం సాధించారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ పార్టీ నీ ఏర్పాటు చేయడంతో భూమా నాగిరెడ్డి వైసిపి లో చేరారు.భూమా నాగిరెడ్డి వైసిపి లో చేరడం,కాంగ్రెస్ పార్టీలో వున్న మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.అంతకు ముందు 2009 లో అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్.హెచ్.భాస్కర్ రెడ్డి నీ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం టికెట్ అవకాశం ఇవ్వడంతో ఫరూక్ ఎన్నికల్లో సుడిగాలి పర్యటనలు చేశారు.2014 లో కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన శిల్పా మోహన్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడంతో రెండవసారి పార్టీ అధిష్టానం మేరకు ఆయన ఎన్నికల్లో సహాయ సహకారాలు అందించారు.అనారోగ్యంతో భూమా నాగిరెడ్డి మృతిచెందడంతో ఉపఎన్నికలు అనివార్యమైంది.మూడో సారి సీనియర్ నేత ఫరూక్ కు టికెట్ ఇవ్వకుండా భూమా వీర శేఖర్ రెడ్డి కుమారుడు భూమా బ్రహ్మ నంద రెడ్డి కి తెలుగుదేశం పార్టీ టికెట్టు కేటాయించడంతో ఆయన విజయానికి కీలక పాత్ర పోషించారు.నాలగవ సారి 2019 ఎన్నికలో కూడా సీనియర్ నేత ఫరూక్ కు టికెట్ ఇవ్వకుండా భూమా కు మరోసారి అవకాశం ఇవ్వడంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభంజనం లో వైసిపి 151 సీట్లు గెలిచి ప్రభంజనం సృష్టించింది.రాష్ట్ర విభజన,ప్రస్తుతవైసిపి ప్రభుత్వం పాలన,తెలుగుదేశం పార్టీ అధినేత పై పెట్టిన కేసులో 52 రోజులు జైల్లో వుండడంతో తెలుగుదేశం పార్టీ పై ప్రజల్లో సానుభూతి పెరిగింది.ఈ నేపథ్యంలో నంద్యాల తెలుగుదేశం అసెంబ్లీ స్థానానికి పోటీ పెరిగింది.ఇప్పటికే నంద్యాల తెలుగుదేశం పార్టీలో పార్టీ నీ నమ్ముకున్న సీనియర్ నాయకుడు ఎన్.ఎం.డి.ఫరూక్,భూమా బ్రహ్మ నంద రెడ్డి,ఏవి.సుబ్బారెడ్డి,ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి ఉన్నారు.నంద్యాలలో మైనార్టీ వర్గం అధికంగా వుండడంతో అధికార,ప్రతి పక్ష పార్టీలు మైనార్టీలకు సీటు కేటాయించాలని నిర్ణయానికి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం గా మారింది.ఈ నేపథ్యంలో ఎన్.ఎం.డి.ఫరూక్ కు తెలుగుదేశం పార్టీ టికెట్టు కేటాయించినట్లు కొన్ని ప్రసార సాధనాల్లో కథనాలు వెలువడ్డాయి.మరో వైపు కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం పెట్టీ అభ్యర్థీ నీ ప్రకటించి సస్పెన్స్ కు ఫుల్ స్టాప్ పెట్టారు..ఇటీవల తమ నాయకుడికి టికెట్టు వచ్చిందని నాయకులకు చెందిన కార్యకర్తలు బాణా సంఛా పేల్చారు.నంద్యాలలో గతంలో రెండు సామాజిక వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణ తీవ్రస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.పరిస్థితులు చెయ్యి దాటిపోయే పరిస్థితుల్లో అప్పట్లో వున్న నేతలు ఎవ్వరూ రెండు వర్గాలతో మాట్లాడకుండా సెల్ ఫోన్లు అఫ్ చేసి హైదరాబాద్ కు వెళ్లినట్లు అప్పట్లో సంచలనంగా మారింది.పరిస్థితులు చెయ్యి దాటిపోయే పరిస్థితుల్లో ఎన్.ఎం.డి.ఫరూక్ రెండు వర్గాలకు సర్ది చెప్పి పెద్ద గండం నుంచి నంద్యాల ప్రజలను కాపాడారు.పదవులు ఎన్ని వచ్చినా నేటికీ మచ్చలేని నాయకుడు అంటే ఫరూక్ అని ప్రజలు చెపుతున్నారు.



భూ కబ్జాలు,రౌడీ ఇజం,బెదిరింపులు,సెటిల్ మెంట్ లకు దూరంగా ఉండేవారు.2024 ఎన్నికల్లో అధిష్టానం టికెట్టు కేటాయించిన విషయం తెలిసిందే..ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రెడ్డి, ఆర్య వైశ్య,బలిజ సామాజిక వర్గాల్లో అసంతృప్తిని క్యాష్ చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.నేతలు అందరూ టికెట్టు ఎవరికి ఇచ్చినా సమిష్టిగా కృషి చేస్తే నంద్యాలలో తెలుగుదేశం విజయం కష్టం కాదని మేదావులు పేర్కొంటున్నారు.మరో వైపు అనకొండ లాంటి శిల్పా కుటుంబాన్ని ఎదురుకోవాలంటే ఎలాంటి పాచికలు వేస్తారో వేచి చూడాల్సిందే.తెలుగుదేశంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి టికెట్టు లభించకపోవడంతో దూరంగా వున్నారు.మరో వైపు శిల్పా రవి నీ గెలిపించుకోవాలని తండ్రి శిల్పా మోహన్ రెడ్డి పాచికలు వేస్తున్నారు.గెలుపే ధ్యేయంగా డబ్బు మంచి నీళ్లలా ఖర్చు పెడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవల ఒక సమితి లో,టౌన్ హాల్,ఒక ప్రవేటు పాఠశాలల్లో మహిళలకు భారీగా డబ్బు పంచు తున్నట్టు ప్రచార మాధ్యమాల్లో హాల్ చల్ చేశాయి.ప్రజల్లో,ఉద్యోగుల్లో,నిరుద్యోగుల్లో వ్యతిరేకత ,శిల్పా కుటుంభం పై వ్యతిరేకత వున్న వారు అధికంగా వుండడం టిడిపి కి లాభంగా కనిపిస్తుంది.పెట్రో ధరలు,నిత్యావసర వస్తువులు,నిరుద్యోగం,ఉద్యోగుల సమస్యలు,ఇంటి పన్నులు,చెత్త



పన్నులు,భూ కబ్జా లు,ఇసుక,మట్టి మాఫియా,గొర్రెలు,సంతలో పశువులు కొన్నట్లు,ఇండియా,పాకిస్తాన్,నన్ను ఓడించే మొగోడు,మగాడు లేదు, మీ అమ్మ మొగుడు అన్నా సంచనల వ్యాఖ్యలు తెలుగుదేశం నాయకులతో పాటు వైసిపి లో వున్న నాయకులకు అశ్రంగా మారింది.మున్సిపాలిటీలో జీతాలు,ఇంట్లో పని చేయించుకుంటున్నారు అని సేవ అంటే ప్రభుత్వ సొమ్ము దోచుకోవడమే అని ప్రశ్నించిన విషయాలు వైసిపి కి గడ్డుపరిస్తితులే అని మేదావులు పేర్కొంటున్నారు. శాంతస్వభావం,అవినీతి,అరాచకం లేని మచ్చ లేని నాయకుడు ఫరూక్ కు అన్ని సామాజిక వర్గాలు మద్దతు ఇస్తున్నాయి.మూడు సామాజిక వర్గాలు కీలకం కావడంతో తెలుగుదేశం నాయకులు అటువైపు ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు.నోటిఫికేషన్ వచ్చిన తర్వాత వైసిపి నేతల మాటలు,అరాచకాలు ధ్యేయంగా తెలుగుదేశం నాయకులు ముందుకు సా గనున్నట్లు తెలుస్తోంది.ఓటరు దేవుళ్ళు డబ్బుకు లొంగుతారో,అభివృద్ధికి,భావితరాల భవిషత్తు ను దృష్టి పెట్టుకుంటారో లేదో వేచిచూద్దాం.



